

## సింహం

మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం
**ఆదాయం: 2 వ్యయం: 14**
**రాజపూజ్యం: 2 అవమానం: 2**

**చైత్రం:** ఈ నెలలో శుభఫలితాలు ఎక్కువగా ఉంటాయి. వృత్తి, ఉద్యోగాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. రాబడి సంతృప్తికరంగా ఉంటుంది. విద్యార్థులకు అనుకూల సమయం. శుభకార్యాలు చేస్తారు. ఊహించని ఖర్చులు ఉండవచ్చు. ఆరోగ్యం నిలకడగా ఉంటుంది.

**వైశాఖం:** అనుకున్న పనులు నెరవేరుతాయి. ఉద్యోగులకు పనిభారం పెరుగుతుంది. కుటుంబంలో సంతోషాలు వెల్లివిరుస్తాయి. వివాదాలకు దూరంగా ఉంటారు. విద్యార్థులు రాణిస్తారు.

**జ్యేష్ఠం:** ఈ నెల ప్రథమార్ధం మిశ్రమంగా ఉంటుంది. ద్వితీయార్ధంలో శుభఫలితాలు పొందుతారు. ఆదాయం స్థిరంగా ఉంటుంది. ఖర్చుల నియంత్రణ అవసరం. కుటుంబంతో సంతోషంగా కాలం గడుపుతారు. అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటారు.

**ఆషాఢం:** ఈ నెల గ్రహస్థితి ఓ మోస్తరుగా ఉంది. వృథా ఆలోచనల కారణంగా పనుల్లో జాప్యం జరగవచ్చు. ప్రయాణాలు కలిసి వస్తాయి. అయితే, ఖర్చులు పెరుగుతాయి. అలసటకు గురవుతారు.

**శ్రావణం:** రోజువారీ పనులు నిరాటంకంగా కొనసాగుతాయి. శ్రద్ధ అవసరం. చిన్నచిన్న అనారోగ్య సమస్యలు, చికాకులు ఉంటాయి. పొదుపుపై మనసు నిలుపుతారు. ఈ నెల ద్వితీయార్ధంలో మానసిక ఇబ్బందులు ఎదురుకావచ్చు. కొత్త పరిచయాలతో జాగ్రత్త అవసరం.

**భాద్రపదం:** ఈ నెలలో ప్రధాన గ్రహాలు అనుకూల ఫలితాలు ఇస్తాయి. ఆర్థిక సమస్యలు దూరమవుతాయి. సంయమనంతో వ్యవహరించడం అవసరం. కుటుంబంలో పెద్దల సలహాలు తీసుకుంటారు. పిల్లల చదువు విషయంలో కలిసి వస్తుంది.

**ఆశ్వీయుజం:** పనుల్లో శ్రమకు తగ్గ విజయం సాధిస్తారు. కుటుంబంతో సంతోషంగా ఉంటారు. నలుగురి సహకారంతో పనులు నెరవేరుతాయి. ఉద్యోగంలో మంచి మార్పు వస్తుంది. విద్యార్థులకు మంచి సమయం.

**కార్తీకం:** ఉద్యోగులకు బరువు, బాధ్యతలు పెరుగుతాయి. కార్య నిర్వహణలో ఏమరుపాటు తగదు. ఆదాయం స్థిరంగా ఉన్నప్పటికీ, ఖర్చులు పెరగవచ్చు. ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతారు. సంకల్పంతో ముందుకు వెళ్తారు.

**మార్గశిరం:** ప్రారంభించిన పనుల్లో మొదట్లో ఆటంకాలు ఎదురైనా అనుకున్న సమయానికి పూర్తవుతాయి. ఆదాయ మార్గాలపై దృష్టి సారిస్తారు. ఇంట్లో ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుంది. విద్యార్థులు సత్ఫలితాలు సాధిస్తారు. సరైన మార్గనిర్దేశం లభిస్తుంది.

**పుష్యం:** ఇంటా బయటా ప్రోత్సాహకరమైన వాతావరణం ఉంటుంది. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తారు. నెలాఖరులో నిర్మాణాది పనులు చేపడతారు.

**మాఘం:** ప్రారంభించిన పనుల్లో ఆటంకాలు ఎదురైనా విజయవంతంగా పూర్తి చేస్తారు. ఆదాయ, వ్యయాలను బేరీజు వేసుకోవడం అవసరం. కొత్త పరిచయాలు ఏర్పడుతాయి. ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్నవారికి విజయం. శుభకార్య నిర్వహణలో అయినవారి సహకారం లభిస్తుంది.

**ఫాల్గుణం:** ఆదాయం స్థిరంగా ఉన్నప్పటికీ, అందుకు తగ్గ ఖర్చులూ ఉంటాయి. ఇంట్లో అనుకూల వాతావరణం ఉంటుంది. ఆర్థిక ఒప్పందాల్లో జాగ్రత్త వహించాలి. విద్యార్థులు సత్ఫలితాలు సాధిస్తారు.

**** ఈ రాశివారికి గురువు భాగ్యంలో (ఏప్రిల్ 31 వరకు), సంవత్సరం పూర్తయ్యే దాకా దశమంలో, సప్తమంలో శని, అష్టమంలో రాహువు, ద్వితీయంలో కేతువు సంచరిస్తారు. గురువు, శని అనుకూల, రాహుకేతువులు మిశ్రమ ఫలితాలు ఇస్తారు. దుర్గాదేవి, గణపతి ఆరాధన మేలు శుభప్రదం.***



## కన్య

ఉత్తర 2,3,4, హస్త, చిత్త 1,2 పాదాలు
**ఆదాయం: 5 వ్యయం: 5**
**రాజపూజ్యం: 5 అవమానం: 2**

**చైత్రం:** ఈ నెలలో గ్రహస్థితి మిశ్రమంగా ఉంటుంది. పనిభారం పెరుగుతుంది. ఖర్చులు నియంత్రణలో ఉంటాయి. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. సహోద్యోగుల సహకారం లభిస్తుంది.

**వైశాఖం:** అనుకున్న సమయంలో పనులు నెరవేరుతాయి. ఆత్మీయుల సహకారం లభిస్తుంది. నలుగురికీ సాయం చేస్తారు. ఆరోగ్యం బాగుంటుంది. రావలసిన డబ్బు అందుతుంది. శుభకార్యాలలో పాల్గొంటారు.

**జ్యేష్ఠం:** ముఖ్యమైన పనులు కుటుంబ పెద్దల సహకారంతో పూర్తవుతాయి. గృహ నిర్మాణ పనులు మొదలుపెడతారు. ఆర్థిక లావాదేవీలు అనుకూలిస్తాయి. వ్యాపారంలో లాభాలు పొందుతారు.

**ఆషాఢం:** ఈ నెలలో గ్రహస్థితి సామాన్యంగా ఉంది. స్నేహితులతో వివాదాలకు దూరంగా ఉండండి. పనులపై మనసు నిలపండి. డబ్బు విషయంలో జాగ్రత్త అవసరం. సహనంతో పనులు చేస్తారు. ప్రారంభించిన పనులు ఆలస్యంగా పూర్తవుతాయి.

**శ్రావణం:** వివాహాది శుభకార్య ప్రయత్నాల్లో అందరి సహకారం లభిస్తుంది. వ్యాపారులు ఒప్పందాల విషయంలో జాగ్రత్తలు పాటించాలి. వ్యాపార విస్తరణ పనులు వాయిదా వేసుకోవడం మంచిది.

**భాద్రపదం:** ఈ నెలలో గ్రహస్థితి అనుకూలంగా ఉంది. వృత్తి, వ్యాపారాలు సంతృప్తికరంగా సాగుతాయి. వ్యాపారంలో లాభాలు గడిస్తారు. ఉద్యోగులకు పై అధికారులతో అభిప్రాయ భేదాలు తలెత్తవచ్చు.

**ఆశ్వీయుజం:** పనులు వేగంగా పూర్తవుతాయి. సంఘంలో గుర్తింపు లభిస్తుంది. విహారయాత్రలు చేపడతారు. శుభకార్య ప్రయత్నాల్లో విజయం సాధిస్తారు. గృహ నిర్మాణ పనులు మొదలుపెడతారు.

**కార్తీకం:** ఈ నెల ప్రథమార్ధంలో ప్రారంభించిన పనులు సకాలంలో పూర్తవుతాయి. ద్వితీయార్ధంలో కొన్ని ఆటంకాలున్నాయి. తొందరపాటు నిర్ణయాల వల్ల నష్టపోయే ప్రమాదం ఉంది.

**మార్గశిరం:** వివాదాలకు దూరంగా ఉంటూ పనులు నెరవేరుస్తారు. ఉద్యోగులకు పనిభారం పెరుగుతుంది. ఆరోగ్యం విషయంలో శ్రద్ధ వహిస్తారు. ఉద్యోగులకు పదోన్నతి, స్థాన చలన సూచన.

**పుష్యం:** ఉద్యోగంలో రాణిస్తారు. ఆదాయం పెరుగుతుంది. కుటుంబంలో అనుకూల వాతావరణం ఉంటుంది. పనిచేసే చోట అనవసరమైన వివాదాలు తలెత్తవచ్చు. సమయానికి భోజనం చేయకపోవడం వల్ల అనారోగ్య సమస్యలు ముందుకు రావచ్చు. జాగ్రత్త వహించండి.

**మాఘం:** ఈ మాసంలో గ్రహస్థితి బాగుంది. ఉద్యోగులకు అనుకూల సమయం. ఆర్థికంగా నిలదొక్కుకుంటారు. మానసికంగా సంతృప్తిగా ఉంటారు. సాహితీవేత్తలకు గుర్తింపు లభిస్తుంది.

**ఫాల్గుణం:** ఆరోగ్యంపై మనసు నిలుపుతారు. ఉత్సాహంతో పనులు చేస్తారు. కొత్త వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. వివాహాది శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యార్థులు చదువులో శ్రద్ధ కనబరుస్తారు. మంచి ఫలితాలను పొందుతారు.

**** ఈ రాశివారికి గురువు అష్టమంలో (ఏప్రిల్ 31 వరకు), సంవత్సరం పూర్తయ్యే దాకా భాగ్యంలో ఉంటాడు. ఆరింట శని, సప్తమంలో రాహువు, జన్మరాశిలో కేతువు సంచరిస్తారు. గురువు, శని అనుకూల ఫలితాలు ఇస్తారు. రాహుకేతువులు మిశ్రమ ఫలితాలు ఇస్తారు. దుర్గాదేవి, గణపతి ఆరాధనతో శుభఫలితాలు పొందుతారు.***